బాటసింగారం పెద్ద మసీద్‌లో ఇఫ్తార్ విందు

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 6 : మండలంలోని బాటసింగారం ఎంపీటీసీ కేశెట్టి వెంకటేశ్ ఆధ్వర్యంలో ముస్లింలకు పెద్ద మసీద్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అన్నారు. అనంతరం ఎంపీటీసీని ముస్లిం సోదరులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్‌పాషా, పిగ్లీపూర్ తాజా మాజీ వార్డు సభ్యుడు హుస్సేన్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

ఆమనగల్లు, ఏప్రిల్ 6: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. శనివారం మండల పరిధిలోని 13 పంచాయతీలు, మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో అధ్యక్షులు, నాయకులు బీజేపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో బీజేపీ సీనియర్ నాయకులు నర్సింహ, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ సింగ్, లక్ష్మణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆమనగల్లు, ఏప్రిల్ 6 : శెట్టిపల్లి గ్రామానికి చెందిన తెల్గమల్ల కనకమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎగిరిశెట్టి సత్యం శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు.

బండరాళ్ల తొలగింపునకు బ్లాస్టింగ్‌లు

మన్సూరాబాద్, ఏప్రిల్ 6: వరదనీటి ట్రంక్‌లైన్ ఏర్పాటు పనులకు అడ్డుగా వస్తున్న బండరాళ్లను తొలగించేందుకు జిలెటిన్ స్టిక్స్‌ను ఉపయోగించి జరుపుతున్న పేలుళ్లతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. జనావాసాల మధ్యన ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా బ్లాస్టింగ్‌లు చేపట్టడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని కాకతీయ స్కూల్ వద్ద నుంచి చంద్రపురికాలనీలోని చంద్రనివాస్ అపార్ట్‌మెంట్ వరకు రూ. 1.90 కోట్లతో 1.3 కిలోమీటరు మేర వరదనీటి కాలువ ట్రంక్‌లైన్ పనులను కొన్ని రోజులుగా నిర్వహిస్తున్నారు. వరదనీటి కాలువ ట్రంక్‌లైన్ పనులకు బండరాళ్లు అడ్డు వస్తుండటంతో వాటిని తొలగించేందుకు జిలెటిన్ స్టిక్స్ ఉపయోగించి పేలుళ్లు జరుపుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పేలుళ్లతో బండరాళ్లు వచ్చి రోడ్లపైనే కాకుండా పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇండ్లపై పడుతున్నాయి. అంతే కాకుండా బ్లాస్టింగ్‌ల తాకిడికి పక్కనే ఉన్న ఇండ్ల కిటికీ అద్దాలు పగలడమే కాకుండా గోడలకు పగుళ్లు ఏర్పడుతున్నాయి. శనివారం మధ్యహ్నం సమయంలో సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని కమ్యూనిటీ హాల్ ఎదురుగా రోడ్డు నెం. 1లో వరదనీటి కాలువలో అడ్డుగా వచ్చిన బండరాళ్లను తొలగించేందుకు జిలెటిన్ స్టిక్స్ ఉపయోగించి జరిపిన పేలుళ్లకు ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఎలాంటి ముందస్తు భద్రతాచర్యలు తీసుకోకుండా జనావాసాల మధ్యన చేపడుతున్న బ్లాస్టింగ్‌లతో ఇండ్లు దెబ్బతిన డమే కాకుండా ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. జిలెటిన్ స్టిక్స్‌ను ఉపయోగించి పేలుళ్లు జరుపకుండా వేరే ఇతర మార్గాల్లో బండరాళ్లను తొలగించేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

షెడ్డును కూల్చివేస్తున్న మున్సిపల్ సిబ్బంది

పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 6: అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలకు దిగారు. మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు రెవెన్యూ 234, 235 సర్వే నంబర్లలో చేపట్టిన అక్రమ గోడౌన్ల నిర్మాణాలను శనివారం జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో కూల్చివేశారు. గోడౌన్‌లలోని సామగ్రిని తరలించేందుకు రెండువారాల సమయం ఇచ్చామని, వాటిని తరలించిన అనంతరం పూర్తిస్థాయిలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ ఎస్ రవీందర్‌రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలకు నోటీసులు ఇచ్చామని, అతి త్వరలోనే అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని స్పష్టంచేశారు. కూల్చివేతల సమయంలో అబ్దుల్లాపూర్‌మెట్ తాసిల్దార్ రవీందర్‌దత్తు, టీపీవో శ్రీనివాస్, పోలీసులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

యాచారం, ఏప్రిల్6: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సందీప్‌కుమార్ అన్నారు. మండలంలోని చింతపట్ల, నందివనపర్తి గ్రామాల్లో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో చింతపట్ల, నందివనపర్తి, యాచారం గ్రామాల్లో రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. రైతులకు గిట్టుబాటు ధరను కల్పిస్తూ రైతులను ఆదుకుంటామన్నారు. దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం సుదర్శన్‌రెడ్డి సీసీలు నరసింహ, స్వరూప, రైతులు పాల్గొన్నారు.

చింతపట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

పోలింగ్ అధికారులకు శిక్షణ

యాచారం : పోలింగ్ అధికారులకు శిక్షణనిస్తున్న ఎన్నికల అధికారులు

యాచారం, ఏప్రిల్ 6 : త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓపీవోలుగా విధులు నిర్వహించనున్న సిబ్బందికి శనివారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పోలింగ్ అధికారులకు ఎన్నికలు నిర్వహించే విధానంపై తహసీల్దార్ అయ్యప్ప, ఎంపీడీవో నరేందర్‌రెడ్డిలతో పాటు ఎన్నికల అధికారులు రాజేందర్, మోతీలాల్, బాలకృష్ణ అవగాహన కల్పించారు. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగంచుకునే విధానంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఎన్నికలో మొదటి పోలింగ్, రెండో పోలింగ్, మూడో పోలింగ్ అధికారుల విధులు ఎంతో కీలకమని సూచించారు. ఓటర్లను గర్తించడం, ఓటర్ స్లిప్, గుర్తింపు కార్డు పరిశీలన, ఓటరు లిస్టులో ఓటరు సీరియల్ నంబర్ ఫొటోను గుర్తించడం, ఓటు హక్కు కోసం సిరా గుర్తు వేయడం, పోలింగ్ నమోదు చేయడం, ఈవీఎంలను భద్రంగా తరలించడం తదితర విధులను సమర్థవంతంగా నిర్వహించాలని వారు సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అయ్యప్ప, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ..మండలంలో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పోలింగ్ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

మంచాల : మంచాల మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం అసెంబ్లీ లెవెల్ పోలింగ్ అధికారులకు ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. తహసీల్దార్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ కిషన్‌చౌహాన్, జహీర్, శ్రీకాంత్ మొదటి విడుతగా 125మందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల విధుల నిర్వహణలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను ఎలా సద్వినియోగం చేసుకోవాలి, పోలింగ్ అధికారుల విధులు, బాధ్యతలు, ఈవీఎంల ఎలా ఉపయోగించాలి, సమస్యలు వస్తే ఎలా పరిష్కరించాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ అధికారులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. కలెక్టర్‌తో అనుసంధానమైన గూగుల్ షీట్ ద్వారా అటెండెన్స్ తీసుకునే తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో పలు గ్రామాల పోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంచాల : అసెంబ్లీ లెవల్ పోలింగ్ అధికారులకు శిక్షణ ఇస్తున్న ట్రైనర్స్

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ప్రశాంతీరెడ్డి

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కోట్ల ప్రశాంతీరెడ్డి, పక్కన ఎంపీడీవో అపర్ణ

షాబాద్, ఏప్రిల్ 6: ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని ఎంపీపీ కోట్ల ప్రశాంతీరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో అపర్ణ ఆధ్వర్యంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయా శాఖలకు సంబంధించిన ఎజెండాను అధికారులు సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఎంపీడీవో అపర్ణ మాట్లాడుతూ...గ్రామాల్లో ఇంటి పన్నుల వసూలు 88శాతం పూర్తయినట్లు తెలిపారు. సమావేశంలో సహకార సంఘం చైర్మన్ చల్లా శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ అన్వర్, ఎంఈవో శంకర్‌రాథోడ్, ఏవో వెంకటేశం, సూపరింటెండెంట్ విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మల్లేశ్, ఏఈలు నరేందర్, శ్రీదివ్య, శారద, హార్టికల్చర్ డివిజన్ అధికారి అశోక్‌యాదవ్, ఏపీవో వీరాసింగ్, ఏపీఎం నర్సింహులు, వార్డెన్‌లు జ్యోతి, శంకర్, డాక్టర్లు వరలక్ష్మి, స్రవంతి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతు వ్యతిరేకి కాంగ్రెస్ సర్కార్

- పంటలు ఎండుతున్నా పట్టించుకోరా..
- రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వానికి పట్టదా..
- నిరసన తెలిపిన అన్నదాతలు

కందుకూరు. ఏప్రిల్ 6 : రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయం నుంచి హైదరాబాద్, శ్రీశైలం రహదారిపై ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి నిరసన తెలిపి అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పర్చకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నదన్నారు. రూ. 500ల బోనస్‌ను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహా రెడ్డి ఏజీ అంజయ్యగౌడ్. ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, గుయ్యని సామయ్య, మేఘనాథ్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మా దేవేందర్, మాజీ జడ్పీటీసీ పెద్ద రామయ్య, మాజీ సర్పంచ్‌లు గంగాపురం గోపాల్‌రెడ్డి,శేఖర్ గుప్తా, సామ మహేందర్‌రెడ్డి, దామోదర్‌గౌడ్, సురుసాని శేఖర్‌రెడ్డి, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, బర్కం వెంకటేశ్. అశోక్, రామకృష్ణ, పారిజాతం, కొండల్‌రెడ్డి, సామ ప్రకాశ్‌రెడ్డి, దేవీలాల్‌నాయక్, అలీ జంగయ్య, పాండురంగారెడ్డి. హన్మంత్‌రెడ్డి, బాబయ్య, రామాంజనేయులు, కృష్ణారెడ్డి, పాండురంగారెడ్డి, జంగయ్య, శ్రీహరి, లక్ష్మణచారి, జంగయ్య పాల్గొన్నారు.



కందుకూరు ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

రైతులకు పాలిట శాపంగా ప్రభుత్వం...

బడంగ్‌పేట, ఏప్రిల్6: రైతుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ గాలికి వదిలేసి పట్టించు కోవడం లేదని మహేశ్వరం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజూ నాయక్ ఆరోపించారు. శనివారం రైతుల సమస్యలను పరిష్కరించాలని మహేశ్వరం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి నిరసన తెలిపారు. పంటలు ఎండిపోతున్నాయని ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా ఎవరూ వినడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పంటకు నీళ్లు లేవు, కరెంటు కోతలతో రైతు ఆగం అవుతున్నాడన్నారు. కాంగ్రెస్ ప్ర భుత్వం అధికారంలోకి వచ్చిన్నప్పటి నుంచి రైతులకు శాపంగా మారిందన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఎందుకు రెండు లక్షల రుణమాఫీ చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఐదు వందలకు గ్యాస్ ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. తప్పుడు వాగ్దానాలు చేయడం తప్పా అమలు చేయడంలేదన్నారు. కౌలు రైతుకు రూ.12 వేలు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదన్నారు. రైతులకు 24గంటల కరెంటు పత్తాలేదన్నారు. పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.25 వేలు ఇవ్వాలన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ఆర్కేపురం, ఏప్రిల్ 6 : ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని సత్యం హోమియోపతి చైర్మన్ గుజ్జ సత్యం అన్నారు. శనివారం కొత్తపేట డాక్టర్స్ కాలనీలోని లక్ష్మీవైట్ హౌస్ షాపింగ్ కాంప్లెక్స్‌లో సత్యం హోమియోపతి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపును లక్ష్మీవైట్ హౌస్ షాపింగ్ కాంప్లెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ తడక భాస్కర్, పెద్ది జగదీశ్, గుజ్జ సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ కార్పొరేట్ హోమియోపతి అందరికి అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో 5 సంవత్సరాల క్రితం మొదటి బ్రాంచ్‌ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అందరికీ ఉచిత డాక్టర్ కన్సల్టేషన్‌తో పాటు ఉచిత మందులను నెల రోజుల పాటు సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 912121 8585కు నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రాజేశ్, నరసింహ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలి

చేవెళ్ల రైతుదీక్షకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు

షాబాద్, ఏప్రిల్ 6: పార్లమెంట్ ఎన్నికల్లో రైతులంతా కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన రైతుదీక్షకు మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు ఎన్నడూ ఇబ్బందులు పడలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని, అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, మాజీ జడ్పీటీసీ జడల రాజేందర్ , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, నాయకులు వెంకట్‌యాదవ్, రమేశ్‌యాదవ్, దర్శన్, రాంచంద్రారెడ్డి, కృష్ణాగౌడ్, చందిప్ప జంగ య్య, శ్రీను, సత్యం, మల్లేశ్, గోపాల్, ఆవిలాశ్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, సురేందర్, దేవేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను ఓడించండి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 6 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ధనబలంతో గెలవాలని కళలు కంటున్న బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటుతో గుణపాఠం చెప్పాలని సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్ అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో ఆ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రాంత అభివృద్ధిలో నిర్లక్ష్యం చూపిన బీజేపీ, గత ఎన్నికల్లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. అభ్యుదయ వాదులకు అవకాశమివ్వాలని ఆయన కోరారు. సమావేశంలో జంగారెడ్డి, పీ యాదయ్య, భాస్కర్, జగన్, సుందర్, జగదీశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త తొలగింపు

- నమస్తే కథనానికి స్పందన

తుర్కయాంజాల్, ఏప్రిల్ 6 : మున్సిపాలిటీ పరిధిలో రోడ్లపై పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించే ప్రక్రియపై మున్సిపాలిటీ అధికారులు దృష్టి సారించారు. ఈ నెల 5న "రోడ్లపైనే చెత్తాచెదారం" అనే శీర్షికతో నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన వార్తకు మున్సిపాలిటీ అధికారులు స్పందించారు. శనివారం అధికారులు రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ను తొలగించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

శుక్రవారం రోడ్డుపై పేరుకుపోయిన చెత్త

చెత్తను తొలగించిన అనంతరం(నేడు)

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

తాగునీటి సమస్య పరిష్కారంపై అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో

మంచాల, ఏప్రిల్ 6 : వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో బాలశంకర్, మండల ప్రత్యేకాధికారి శాంతిశ్రీ అన్నారు. శనివారం మంచాల ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేకాధికారులతో తాగునీటి సమస్య పరిష్కారంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి సమస్య నెలకొంటే వెంటనే మండల స్థాయి అధికారులు వెంటనే మండల స్థాయి అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మండల పరిధిలో ఆరుట్ల, మంచాల, తిప్పాయిగూడ, చెన్నారెడ్డిగూడ, పీసీతండా, దాద్‌పల్లిని నీటి ఎద్దడి గ్రామాలుగా గుర్తించామని, ఆ గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో నీటి సమస్య నెలకొంటే వెంటనే 9347492260 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో తేజోసింగ్, అధికారులు పాల్గొన్నారు.

అనాథ గృహం నిర్వహించడం అభినందనీయం

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఆర్కేపురం, ఏప్రిల్ 6 : అనాథ విద్యార్థి గృహం ఒక దేవాలయమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ చిత్రలేఅవుట్ కాలనీలోని అనాథ విద్యార్థి గృహ గ్రౌండ్ ఫ్లోర్‌లో నూతనంగా నిర్మించిన 14 వాష్ రూమ్స్, అధునాతన హేయిర్ కటింగ్ సెలూన్, వాషింగ్ మిషన్స్‌లను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఉద్యోగులను పెట్టకుండా ఎవరికీ జీతాలు లేకుండా హాస్టల్‌లో అన్ని బాధ్యతలను మార్గం రాజేశ్ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పద్మజ, శశిమోహన్, ప్రసన్నదేవి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.